## జిల్లాలో ప్రత్యేక తనిఖీలు : ఎస్పీ బాలస్వామి

**మెదక్ అర్బన్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):** నెంబర్ ప్లేట్లు లేని, అనుమానాస్పద వాహనాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ పైన ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ బాలస్వామి తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు అతివేగం, ట్రాఫిక్ నియమాలు అనుసరించకపోవడం వల్లే జరుగుతున్నాయన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలన్నారు. నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. తమ వాహనాలకు నెంబర్ ప్లేట్లు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఉండాలని, లేని యెడల వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయన్నారు. వాహనం నెంబర్ ప్లేట్ స్పష్టంగా కనిపించే విధంగా ఏర్పాటు చేసుకోవాలని, నెంబర్ ప్లేట్ ఒక వాహనానిది మరో వాహనానికి పెడితే చీటింగ్ కేసు నమోదు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ మోటార్ వెహికిల్ యాక్ట్ నిబంధనలపై అవగాహన కలిగిఉండాలని, తప్పకుండా వాటినిపాటించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా తిరిగేవారిపై కఠినంగా వ్యవహరిస్తూ కేసులు నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రధాన రహదారులతో పాటు గల్లీలలో కూడా ఆకస్మిక తనిఖీలు చేయాలని సూచించారు.




మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


## చెరువు తూములో ఇరుక్కుని వ్యక్తి మృతి

**చౌటకూరు, ఫిబ్రవరి 9, (ప్రభాతవార్త):** ప్రమాదవశాత్తు చెరువు తూములో ఇరుక్కుపోయి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామ శివారులో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. ఎస్ఐ కథనం ప్రకారం...మండలంలోని ధరిపల్లి గ్రామానికి చెందిన వడ్ల మల్లేశం (46) గురువారం పనినిమిత్తం సుల్తాన్‌పూర్ గ్రామానికి వెళ్లి పనులు ముగించుకుని తిరిగి స్వగ్రామానికి వస్తూ సుల్తాన్‌పూర్ గ్రామ శివారులోని పెద్ద చెరువు కట్టపై నిద్రకు ఉపక్రమించాడన్నారు. నిద్రలోకి జారుకున్న మల్లేశం ప్రమాదవశాత్తు తూములోకి జారిపడిపోయాడన్నారు. చెరువులో నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో చెరువు తూము వరకు కొట్టుకుపోయి తూము వద్ద ఊపిరాడక అక్కడే మృత్యువాత పడ్డాడన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ఏరియా ఆసుపత్రికి తరలించామని పుల్కల్ ఎస్ఐ క్రాంతి పాటిల్ పేర్కొన్నారు. మృతుడి భార్య గోవిందమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ తాజా మాజీ సర్పంచ్ అల్వాల రేణుక నర్సింలు, కాంగ్రెస్ నాయకులు కలాలి ఈశ్వర్‌గౌడ్‌లు వినతి చేశారు.



మంత్రి రాజనర్సింహాకు వినతిపత్రం అందచేస్తున్న కాంగ్రెస్ నేతలు

## చక్రియాల్ గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించండి

**-మంత్రి దామోదర రాజనర్సింహకు కాంగ్రెస్ నేతల వినతి**

**చౌటకూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మండలంలోని చక్రియాల్ గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్‌నాయకులు శుక్రవారం మంత్రి దామోదర్ రాజనర్సింహాకు వినతిచేశారు. సంగారెడ్డిలో మంత్రి నివాసానికి కాంగ్రెస్ నేతలు చేరుకుని ఆయనకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గ్రామంలోని అతిపురాతనమైన శ్రీలక్ష్మీఅనంతపద్మనాభస్వామి ఆలయానికి వెళ్లే దారిని సిమెంటు రోడ్డుగా మార్చాలని, గ్రామంలో అవసరమైన వీధులలో మురుగు కాల్వలు, సిమెంటు రోడ్లు, హైమాస్ లైట్లు లాంటి అభివృద్ధి పనుల కొరకు నిధులు కేటాయించాలని వినతి చేశామన్నారు. శ్రీ లక్ష్మీ అనంతపద్మనాభస్వామి ఆలయ పాలక మండలి పదవీ కాలం ముగిసిందని, అందుకు నూతన కమిటిని ఏరాపటు చేసేందుకు చొరవ చూపాలని మంత్రికి వివరించినట్లు కాంగ్రెస్ గ్రామ కమిటి అధ్యక్షులు చిన్నరోళ్ల పాటి రాజశేఖర్, నాయకుల భానూరి లక్ష్మణ్, బోడపల్ల ఆనందం, రోళ్లపాటి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## కందిలో నర్సరీని పరిశీలించిన కలెక్టర్



కందిలో నర్సరీని సందర్శించేందుకు వెళుతున్న కలెక్టర్ వల్లూరి క్రాంతి

**కంది, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా మూడవ రోజైన శుక్రవారం కంది గ్రామాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి సందర్శించారు. గ్రామంలోని నర్సరీని కలెక్టర్ పరిశీలించి బాధ్యులకు పలు సూచనలు, సలహాలు అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామంలో మొక్కలు నాటారు. గతంలో నాటిన మొక్కల ఎదుగుదలను పరిశీలించారు. ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలని, నాటిన ప్రతిమొక్క చెట్టుగా ఎదిగేలా చొరవ తీసుకోవాల న్నారు. కార్యక్రమంలో డిఎల్‌పిలో సతీష్‌రెడ్డి, ఎంపిడిఓ విశ్వప్రసాద్, తహసీల్దార్ విజయలక్ష్మి, పంచాయతీ ప్రత్యేక అధికారి సంధ్యారాణి పాల్గొన్నారు.

## పొన్నం అభ్యర్థనపై స్పందించిన కేంద్ర మంత్రి

**ఎల్లమ్మ చెరువు సుందరీకరణపై సానుకూల స్పందన**

**హుస్నాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** శాసనసభ ఎన్నికల సమయంలో పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ, మరమ్మతులు చేసి పర్యటక కేంద్రంగా మారుస్తానని మాట ఇచ్చిన రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి ,హుస్నాబాద్ శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్ మాట ఇచ్చిన విషయం తెలిసిందే. ఇచ్చిన హామీ నెరవేర్చేందుకు పొన్నం ఇటీవల కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ఎల్లమ్మ చెరువు ప్రాముఖ్యత, చరిత్రాత్మక నేపథ్యం తెలియ జేస్తూ కట్ట నిర్మాణంతో పాటు సుందరీకరణలో భాగంగా లైటింగ్ సిష్టం, లేజర్‌లైట్, మ్యూజిక్ ఫౌంటెడ్ సిష్టమ్, ఓపెన్ జిమ్, బోటింగ్‌తో పాటు పర్యటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాట్లు చేసే సౌకర్యాలు,ప్రజల ఇలవేల్పుగా కోరిన కోరికలను తీర్చి కొంగు బంగారం చేసే దేవాలయంగా పేరుగాంచిన ఎల్లమ్మ తల్లి దేవాలయ ప్రతిష్టతను పెంచే విధంగా అన్ని వసలుతు,సౌకర్యాలు ఏర్పాటు చేయాలని లేఖ రాయగా ఈ విషయంపై స్పందించిన కిషన్‌రెడ్డి వెంటనే చర్యలు చేపడతామని పొన్నం ప్రభాకర్‌కు లేఖరాసారు. సానుకూలంగా స్పందించిన కిషన్‌రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్థిక సంస్కరణల పితామహుడు పివి

**రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** ఆర్థక సంస్కరణ పితామహుడు మాజీ ప్రధానమంత్రి పివి నరసింహారావు అని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం పివి నరసింహారావుకు భారతరత్న అవార్డు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో పివి జాతి మరువలేని మహా నేత అని, దేశ ఆర్థిక వ్యవస్థకు ఆయన ఆయువు పట్టుగా నిలిచారన్నారు. ఆయన చేపట్టిన ఆర్థిక అప్పటి ఫలాలే ప్రస్తుతం దేశం అనుభవిస్తుందన్నారు. ఏఐసిసి అధ్యక్షునిగా ఆయన ఉన్నప్పుడు ఎన్ఎస్‌యూఐ అధ్యక్ష స్థాయిలో చాలా సార్లు కలిసిన విషయాన్ని గుర్తు చేశారు. పివి పుట్టినగడ్డ హుస్నాబాద్ అని ఆ ప్రాంతానికి ప్రస్తుత శాసన సభ్యునిగా, రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఆయన ఆశయాలను తప్పకుండా నెరవేరుస్తామన్నారు.

**పొన్నంకు కృతజ్ఞతలు తెలిపిన మాజీ సర్పంచ్, ఎంపిటిసి...**

రాష్ట్ర రావాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కపూర్ నాయక్ తండా మాజీ సర్పంచ్ బానోతు సంతోష్‌నాయక్‌తో పాటు మాజీ ఎంపిటిసి భాస్కర్ నారయక్‌లు శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కలసి వారి గ్రామానికి బస్సు మంజూరు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న కొన్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. తండాలో 932ఎకరాల సీలింగ్ భూములు గిరిజనుల చేతుల్లో ఉందని అదే భూమిపై ఆదారపడి వారు వారి తాతముత్తాతల నుండి బ్రతుకుతున్నారని కావున ఆ భూములను ఆ రైతుల పేరుపైనే పట్టాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు బొనోతు మోహన్ నాయక్, రాజునాయక్, మహేందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



పివి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న మంత్రి పొన్నం

# పకడ్బందీగా ఈవీఎం చెకింగ్‌లు నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** రానున్న సాధారణ పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఎన్నిక సంఘం ఆదేశాల మేరకు ఈనెల 5 నుంచి 14 వరకు ఈవీఎం గోదాంలో ఈవీఎంల మొదట దశ తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ అన్నారు. కలెక్టరేట్‌లోగల ఈవీఎంల ఫస్ట్‌లెవల్ చెకింగ్ పనులను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ అఫ్ ఇండియా నిబంధనలు పాటిస్తూ ఈవీఎం మీషన్‌ల ఫస్ట్‌లెవల్ చెకింగ్ జరపాలని అధికారులకు సూచించారు. ఈవీఎం మీషన్లు భద్రపరిచే స్ట్రాంగ్ రూంలను పరిశీలించనట్లు తెలిపారు. ఎలక్షన్ కమిషన్ అఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం స్ట్రాంగ్ రూంలను బయట సీసీ కెమెరాల అమరికలో కొంత మార్పులు చేయాలని ఎలక్షన్ సూపరింటెండెంట్ రామేశ్వర్‌కు సూచించారు. ఎఫ్ఎల్‌సి హల్‌లో ప్రత్యేక గుర్తింపు కార్డు, ఫోన్ బయట డిపాజిట్, డోర్ ఫ్రైమ్ మేటల్ డిటెక్టర్, హండ్ ఎల్డ్ మెటల్ డిటెక్టర్ ద్వారా పూర్తిగా పకరిశీలించిన తర్వాతే లోనికి పంపాలన్నారు. ఈవీఎం మీషన్ చెకింగ్‌లను జాగ్రత్తగా, అత్యంత పకడ్బంధీగా జరపాలని టెక్నికల్ ఇంజనీర్లకు సూచించారు. గోదాం చుట్టూ మైనర్ మరమ్మతులను త్వరగా పూర్తి చేయాలని అర్‌అండ్‌బి డీఈకి సూచించారు. కార్యక్రమంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనేలా చూడాలన్నారు.



ఈవీఎంల మొదట దశ తనిఖీ పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

# భక్తులతో కిటకిటలాడిన వనదుర్గా మాత ఆలయం

**పాపన్నపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం శుక్రవారం మాఘ అమావాస్యను పురష్కరించుకుని భక్తులతో పులకించింది. ఉత్సవాలను ఆలయ కమిటి చైర్మన్ బాలగౌడ్, ఇఓ మోహన్‌రెడ్డిలు ప్రారంభించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయానికి కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, హైద్రాబాద్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో ఆలయ పరిసరాలు అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి. మాఘఅమావాస్యను పురష్కరించుకుని శుక్రవారం ఏడుపాలయ వనదుర్గ భవాని మాతను మెదక్ మాజీఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు, ఇఫ్కోడైరెక్టర్ దేవేందర్‌రెడ్డి దర్శించుకున్నారు.

**తప్పని తిప్పలు-కాలినడకే దిక్కు...**

ఆలయ పరిసరాల్లో మంజీర పాయల్లో మాఘ స్నానాలు ఆచరించేందుకు సదూర ప్రాంతాల నుంచి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి తిప్పలు తప్పలేదు. వాహనాలలను కిలో మీటరు దూరంలో పెట్టి కాలినడక పుణ్యస్నానాలు ఆచరించేందుకు వెళ్లాల్సిన దుస్తితి దాపురించింది. నాలుగు చక్రాల వాహనాలకు నగ్సాన్‌పల్లి వైపు చెలిమెల కుంట వైపు పోతన్‌శెటిపల్లి వైపు నుంచి ఏడుపాయలకు వచ్చేసిన భక్తులు తమ వాహనాలను రెండవ బ్రిడ్జి సమీపంలో పార్కంగ్‌కు ఏర్పాటు చేశారు. పార్కింగ్ ప్రాంతం నుంచి ఏడుపాయల క్షేత్రం వద్ద గల బస్టాపు వరకు పోయేందుకు సౌకర్యాలు (ఆటోలు, మిని బస్సులు లేక) భక్తలు ప్రయాసపడాల్సి వచ్చింది.

**చలువ లేదు..తాగునీరు రాదు...**

అమ్మవారిని సదూర ప్రాంతాల నుంచి దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు సౌకర్యాలు కల్పించడంతో అధికారులు, పాలకులు విఫలమయ్యారన్న విమర్శలు వినవచ్చాయి. భానుడి ప్రతాపంతో ఎండులు తీవ్ర రూపం దాల్చడంతో భక్తులు అమ్మవారి దర్శనానికి ఇక్కడు పడాల్సి వచ్చింది. భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించడంలో విఫలం కావడంతో భక్తుల గొంతులు ఎండుకుపోయాయి. ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు చేరుకోవడంతో ఆలయ పరిసరాల్లో 200 మంది పోలీసులతో మెదక్ డిఎస్‌పి ఫణీందర్ పాపన్నపేట ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో బందోబస్తును నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు ఆలయ కమిటి ధర్మకర్తలు తమ వంతు సేవలు అందించారు.



మంజీర పాయల్లో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు(ఇన్‌సెట్‌లో పూజలందుకుంటున్న భవానిమాత)



కలెక్టర్ రాజర్షిషాకు వినతిపత్రం అందజేస్తున్న అంబేద్కర్ సంఘంనాయకులు

## రాందాస్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలి

**మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**

మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో డా.బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం మెదక్ విభాగం నాయకులు శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షిషాకు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ మెదక్ పట్టణంలో రాందాస్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పి పట్టించుకోవడం లేదన్నారు. మెదక్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహం లేకపోవడం మెదక్ పట్టణ పాలకవర్గానికి సిగ్గుచేటనరి, రాందాస్ చౌరస్తాలో యధావిధిగా అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసేవరకు ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణ అధ్యక్షుగుల తొగుట సైదులు, సెక్రటరీ చెదలు సాయికుమార్, జనరల్ సెక్రటరీ గంటని సంతోష్, అయితారం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి సెస్టోబాల్ జాతీయ స్థాయి పోటీలు

**అమీన్‌పూర్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** సెస్టోబాల్ 4వ ఫెడరేషన్ కప్ 2024 ఫిబ్రవరి 10, 11వ తేదీల్లో అమీన్‌పూర్ లోని సూర్య ది గ్లోబల్ స్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు పాఠశాల సీనియర్ ప్రిన్సిపాల్, ట్రస్టీ లక్ష్మీ ధరిత్రి తెలిపారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ టోర్నమెంట్ వివరాలను వెల్లడించారు. విద్యార్థులు చదువులతో పాటు క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం చేకూరుతుందన్నారు. అనంతరం ఇండియా సెస్టోబాల్ జనరల్ మహమ్మద్ అఖిబ్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగే సెస్టోబాల్ ఫెడరేషన్ కప్ 2024 దేశంలోని 14 రాష్ట్రాల నుండి పది పురుషుల జట్లు, ఎనిమిది మహిళల జట్లు పోటీ పడుతున్నట్లు తెలిపారు. కాగా 300 మంది క్రీడాకారులకు పాఠశాలలో భోజన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలంగాణ సెస్టోబాల్ అధ్యక్ష, కార్యదర్శులు జక్కుల దామోదర్‌రావు, ఓదెలు యాదవ్‌లు తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ సెస్టోబాల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాదాడి విరాట్, అధిక జయపాల్‌రెడ్డి, ఎడపల్లి అనిల్, చంద్రశేఖర్, తెలంగాణ రిఫరీ బోర్డు చైర్మన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఆదివారం జరిగే ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు వారు తెలిపారు.

## పివి.నరసింహారావుకు భారతరత్న రావడం హర్షణీయం

**-మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి**

**గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):**

తెలంగాణ ముద్దుబిడ్డ, తెలుగు తేజం పివి.నరసింహారావుకు అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రకటించడం హర్షణీయమని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపర చాణిక్యుడు, రాజకీయ దురంధరుడు, దేశ ఆర్థిక వ్యవస్థకు జీవంపోసి సంస్కరణలకు మార్గదర్శిగా నిలిచిన మాజీ ప్రధానమంత్రి పివి.నరసింహారావుకు భారతరత్న పురస్కారం ప్రకటించడం పట్ల కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

**సీపీ డా. అనురాధ**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ డా॥అనురాధ అన్నారు. 35వ జాతీయ భద్రత మాసోత్సవాలలో భాగంగా సిద్దిపేట ట్రాఫిక్ పోలీసు ఆధ్వర్యంలో శుక్రవారం పోలీసు కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరూ రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా వాహనాలు నడపాలన్నారు. అతివేగం, అజాగ్రత్త, మద్యం సేవించి, నిద్రలేమితనం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్లే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రులను గోల్డెన్ అవర ఒక గంటలోపు దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరలించి వారి ప్రాణాలు కాపాడం చాలా ముఖ్యమన్నారు. రెండేళ్ల నుంచి జాతీయ భద్రత మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మూడు నేషనల్ హైవేలు రాజీవ్ రహదారి అర్ అండ్ బి రోడ్లు ఉన్నాయని ప్రమాదాల నివారణ కోసం రోడ్డుపై ఉన్న 66 గ్రామాలలో రోడ్డు సేఫ్టీ కమిటీలో 462 మంది సభ్యులను నియమించడం జరిగిందన్నారు. కారు నడిపే సమయంలో సీట్ బెల్టు, ద్విచక్ర వాహనం నడిపే సమయంలో హెల్మెట్ విధిగా ధరించాలన్నారు. మైనర్ డ్రైవింగ్ ఎట్టి పరిస్థితుల్లో చేయరాదన్నారు. మానవ తప్పిదం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఈ-చలాన్ పెండింగ్‌లో ఉన్న వాహనాదారులు ఈ నెల 15లోగా ప్రభుత్వం విధించిన రాయితీ గడువును సద్వినియోగం చేసుకోవాలన్నారు. 108 మెడికల్ సిబ్బంది ఎవరైనా రోడ్డు ప్రమాదంలో ఇతర కారణాల ద్వారా అపస్మారక స్థితిలోకి వెళ్లిన వారిని ఎలా బతికించాలి అనే విషయంలో పీపీఆర్ ద్వారా డెమో నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసుఅధికారులు ప్రసన్నకుమార్, సురేందర్‌రెడ్డి, చంద్రశేఖర్, ధరణికుమార్, సత్యనారాయణరెడ్డి, లతీఫ్, డిటిఓ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అనురాధ



ధరిపల్లిలో అధికారులకు సూచనలు చేస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షీ షా

## అర్హులైన ప్రతి ఒక్కరికి మహాలక్ష్మీ పథకం

**కలెక్టర్ రాజర్షీ షా**

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికి మహాలక్ష్మి పథకంను వర్తింప చేస్తామని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. శుక్రవారం చిన్నశంకరంపేట మండలం ధరిపల్లిలో నిర్వహిస్తున్న పారిశుధ్యం పనులను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మహాలక్ష్మి పథకానికి జిల్లా వ్యాప్తంగా 1లక్ష57వేల దరకాస్తులు రాగా అందులో 87వేల దరకాస్తులో పూర్తి సమాచారం ఉందని, 70వేల దరకాస్తులో సమాచారం సరిగ్గాలేదని, ఆ దరకాస్తులను అంగన్‌వాడి కార్యకర్తలు, పంచాయాతీ కార్యదర్శులు, బీవోఈల ద్వారా వాటిని పూర్తి చేయించనున్నట్లు ఆయన వివరించారు. విదుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన పరిశీలించి పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ సారించాలని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ మన్నన్, ఎంపీడీవో ప్రవీణ్, మాజీ సర్పంచ్ సిద్ధిరాంరెడి, శ్రీనివాస్‌లు పాల్గోన్నారు.

**పదిలో నూరు శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి : డీఈఓ**

పదిలో నూరు శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాదించేలా ఉపాధ్యాఉలు కృషి చేయాలని జిల్లా విద్యాదికారి రాధాకిషన్ ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం ధరిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠాలను ఆయన పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థి ఒకరు పాఠశాలకు సరిగ్గా రవాడంలేదని ఉపాధ్యాయులు సూచించగా స్వయంగా డీఈవో విద్యార్థి ఇంటికి వెల్లి వారి తలిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. పదిలో వెనకబడిన విద్యార్థులకు ప్రణాళికలను ఏర్పాటు చేసి చదివించాలని ఉపాద్యాయుల ఆయన సూచించారు. ఆయన వెంట ఎంఈవో బుచ్యా నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రావు ఉన్నారు.

## జాతీయ స్థాయిలో క్రీడాకారుడికి వెండి పతకం



వెండి పతకాన్ని సాధించిన క్రీడాకారుడిని అభినందిస్తున్న దృశ్యం

**చౌటకూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ఈ నెల 2,3,4,5వ తేదీలలో జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో జరిగిన 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఖోఖో పోటీల్లో తెలంగాణ జట్టు తరఫున అండర్ 14 విభాగంలో చౌటకూరు గ్రామానికి చెందిన ఉదయ్ చరణ్ ప్రతిభ చాటి జాతీయ స్థాయిలో వెండి పతకాన్ని కైవశం చేసుకున్నాడు. పథాకాన్ని స్వాధీనం చేసుకున్న క్రీడాకారుడిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి పీఈటి కృష్ణ, గ్రామస్థులు క్రీడాకారుడిని ప్రత్యేకంగా అభినందించారు. మెదక్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగగడ్, యాదయ్య, మన ఇంటి భోజనం యాజమాన్యం నవ్వ రాకేష్‌లు, సీనియర్ క్రీడాకారులు బిందు సాగర్ కార్తీక్, యాదగిరిలు అభినిందించి సన్మానించారు.

## సబ్బు బిళ్లపై పివి చిత్రం చిత్రించిన రామరాజు



**గజ్వేల్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):** భారత మాజీ ప్రధానమంత్రి దివంగత పివి.నరసింహారావుకు భారతరత్న బిరుదు రావడం అభినందనీయమని శ్రీ రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి రామరాజు పేర్కొన్నారు. శుక్రవారం సబ్బుబిళ్ళపై పివి.నరసింహారావు చిత్రాన్ని చిత్రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని పివి.నరసింహారావుకు భారతరత్న రావడం తెలుగు వారందరికీ గర్వకారణమన్నారు. దేశంలో విప్లవాత్మక ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి భారత్‌ను ఆర్థిక శక్తిగా మార్చేందుకు పునాదివేసిన వ్యక్తిని భారతరత్నతో సత్కరించడం సంతోషకరమన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 40 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** ప్రభుత్వ రేషన్ బియ్యం (పిడిఎస్ రైస్) అక్రమంగా వాహనంలో తరలిస్తున్న 40 క్వింటాళ్ల బియ్యాన్ని శుక్రవారం పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు. సిద్దిపేట టూ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో టాటా ఏసీ టిఎస్36టి8976 నంబరుగల వాహనంలో కొమురవెల్లి మండలం మర్రిముచ్చాల గ్రామానికి చెందిన అకుల మహిపాల్ చుట్టు పక్క గ్రామాలలో ప్రభుత్వ రేషన్ బియ్యం 40 క్వింటాళ్లు తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు రైస్ మిల్‌లో అమ్మడానికి తరలిస్తున్నట్లు వచ్చిన నమ్మదిగన సమాచారం మేరకు దాడి చేసి బియ్యంతో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు. బియ్యంతో టాటా ఏసీ వాహనాన్ని టూ టౌన్ పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. గ్రామాలలో, పట్టణాలలో ఇసుక అక్రమంగా రవాణా చేసిన పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా, గ్యాంబ్లింగ్, పేకాట ఏదైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వెంటనే 8712667100,8712667447 లేదా డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారిపేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.



రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్న పోలీసులు

# అంబేడ్కర్ రాజ్యాంగం ఎన్నోదేశాలకు ఆదర్శం



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రేవంత్‌రెడ్డి, బిఎస్‌రాములు, కోటేశ్వర్‌రావు, వెంకటేశ్వర్‌రావు తదితరులు

## -"బిసినోట్ " పుస్తకావిష్కరణలో సిఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:**
భారతదేశంలో అంబేడ్కర్ ఓఅద్భుతమని ,ఆయన దేశానికి అందిచిన రాజ్యాంగం ఎన్నోదేశాలకు ఆదర్శంగా నిలిచిందని తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈమేరకు శుక్రవారం అసెంబ్లీలోని తనఛాంబర్‌లో బిసి కమిషన్ తొలిచైర్మన్ బిఎస్‌రాములు భారత రాజ్యాంగం, ఓబిసిలకు అంబేడ్కర్ కాంట్రిబ్యూషన్ ప్రస్థావన పేరుతో రాసిన "బిసినోట్ "పుస్తకాన్ని సిఎం ఆవిష్కరించారు. ఈసందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిసామాజిక వర్గానికి,కులానికి ప్రాతినిధ్యం, అవకాశం జనాభా దామాషా మేరకు ప్రతిపాదించి అమలు జరిపితే అన్ని ప్రాంతాలకు అన్నివర్గాలకు సమానమైన అవకాశాలు అందుతాయన్నారు. తద్వారా ఆయా సామాజికవర్గాల్లో ప్రాతినిధ్యం పెరిగి ప్రజాస్వామ్యానికి నిజమైన అర్థం వస్తుందన్నారు. ఈసందర్భంగా కులగణనపై తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ సిఎం రేవంత్‌రెడ్డికి ఓబిసి సమాఖ్య కృతజ్ఞతలు తెలిపింది. దేశవ్యాప్తంగా ఓబిసి రిజర్వేషన్ల అమలుకై భారతీయ ఓబిసి సమాఖ్య చేస్తున్న ఉద్యమానికి మద్దతు కావాలని సంఘం జాతీయ అధ్యక్షులు కె.కోటేశ్వర్‌రావు, పుస్తకరచయిత సమాఖ్య గౌరవాధ్యక్షులు బిఎస్‌రాములు కోరారు. ఈకార్యక్రమంలో సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి అనంచిన్ని వెంకటేశ్వర్‌రావు, సభ్యులఉు చింతకాయల వెంకటేశ్వర్లు, శీలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ శక్తులు విద్యుత్ సంస్థల్లోకి వస్తే రైతులకు తీవ్ర నష్టం

**-"సేవ్ పవర్ సెక్టార్ -సేవ్ ఇండియా "నినాదంతో దేశవ్యాప్త ఆందోళనలు**
**-ఏఐఎస్ఈ ప్రధాన కార్యదర్శి మోహన్ శర్మ**

**హైదరాబాద్,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:**
విద్యుత్ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగించే దిశగా కేంద్రం ప్రయత్నిస్తుందని వాటిని కార్మిక లోకమంతా ఐక్యంగా అడ్డుకోవాల్సిన అవసరం ఉందని ఆల్ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ (ఏఐఎస్ఈ) ప్రధాన కార్యదర్శి మోహన్ శర్మ అన్నారు. కార్పొరేట్ కంపెనీలు విద్యుత్ సంస్థల్లో అడుగుపెడితే సామాన్య ప్రజలతోపాటు రైతులపై తీవ్ర ఆర్థికభారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈమేరకు శుక్రవారం ఖైరతాబాద్ మింట్‌కాంపౌండ్‌లోని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ప్రధాన కార్యలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ "సేవ్ పవర్ సెక్టార్ -సేవ్ ఇండియా "నినాదంతో దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా విద్యుత్ సంస్థలను రక్షిం చుకోవాల్సిన బాధ్యత ఉద్యోగులతోపాటు ప్రజలపై ఉందన్నారు 15లక్షల మంది ఉద్యోగులు ,విద్యుత్‌రంగంలో ప్రత్యక్షంగా పరోక్షంగా పనిచేస్తున్నాని సమానపనికి సమానవేతనం కార్మికులకు చెల్లించాలని సుప్రీంకోర్టు సూచిం చినా వాటిని నేటికి అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి లేకుండా కేంద్రం నిర్ణయాలు తీసుకోవద్దని, కార్పొరేట్ కంపెనీలు విద్యుత్ సంస్థల్లోకి వస్తే విద్యుత్ యూనిట్ ధరలు భారీగా పెరిగి సామాన్యులకు కరెంట్ దూరమవుతుందన్నారు. విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ దేశవ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగులు, ఇంజనీర్ల యూనియన్లతో కలిసి పోరాటం కొనసాగిస్తుం దని పేర్కొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మోహన్‌శర్మ, సాయిబాబు తదితరులు

**నేడు,రేపు ఏఐఎస్ఈ జాతీయ సమావేశం ..**
ఐఎస్ఈఈ 16వ జాతీయ సమావేశాన్ని శని,ఆదివారాల్లో రెండురోజులపాటు ఎర్రగడ్డ జిటిఎస్ కాలనీలోని జెన్కో ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయూస్ 1104 యూనియన్ ప్రధాన కార్యదర్శి జి.సాయిబాబ తెలిపారు. దీనికి దేశవ్యాప్తంగా పలురాష్ట్రాల నుంచి సుమారు 300లమంది ప్రతినిధులు హాజరవుతారని 10వేలమంది కార్మికులతో స్వాగత ర్యాలీ, బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమాలకు ముఖ్యఅతిథులుగా ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్జీత్ కౌర్, తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక సలహాదారు మల్లురవి, జమ్మూ -కాశ్మీర్, నేపాల్‌ల నుంచి పలువురు ముఖ్యనేతలు హాజరవుతారని పేర్కొన్నారు. ఈసమావేశంలో ఏఐఎస్ఈఈ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మహ్మద్ షమిముల్లా, సెక్రటరీ కృష్ణ బోయర్, 1104 రాష్ట్ర అధ్యక్షులు వి.వెంకటేశ్వర్లు, వేణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల హృదయాలలో స్థానం సంపాదించిన వ్యక్తి రమణాచారి



గాయనీ సంయుక్త బృందం సభ్యులను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**
ప్రముఖ సంగీత గురువు, గానసభ సంగీత కళాశాల అధ్యాపకురాలు సంయుక్త తమ శిష్యబృందంతో కలిసి అన్నమయ్య, రామదాసు కీర్తనలు శ్రావ్యంగా గానం చేసి అందరి నుంచి ప్రశంసలు అందుకున్నారు. శుక్రవారం రాత్రి త్యాగరాయ గానసభ నిర్వహణలో త్యాగరాయ గానసభలోని కళాలలిత కళావేదికలో విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి.రమణాచారి 72వ జన్మదినోత్సవాల సందర్భంగా ఐదు రోజుల పాటు జరిగే సాంస్కృతిక కార్యక్రమాల సందర్భంగా సంకీర్తనల గాన కార్యక్రమం గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సంయుక్త బృంద గానగోష్ఠి ఆకట్టుకుంది. ముఖ్యఅతిథిగా నేటినిజం పత్రిక ఎడిటర్ బైసా దేవదాస్ హాజరై ప్రసంగిస్తూ సంగీతం మనసుకి విశ్రాంతి ఇస్తుందన్నారు. ధనం సంపాదించిన ఎందరో అధికారులు చాలా మంది ఉన్నారని, ప్రజల హృదయాలలో స్థానం సంపాదించిన వారిలో కెవి.రమణాచారి ప్రముఖులు అని అన్నారు. దేశంలో ఎక్కడా ఒక అధికారి పదవి విరమణ చేసిన తర్వాత కూడా రోజుల తరబడి ఆయన జన్మదినోత్సవాలను వేడుకగా జరగడం వినలేదని, అది ఒక్క రమణాచారి విషయంలో మాత్రమేనని అన్నారు. ఆయన సహృదయత, ప్రేమతత్వం ఇందుకు కారణం అని అన్నారు. గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి మాట్లాడుతూ రమణాచారి పట్ల ఉన్న అభిమానంతో కళాసప్తాహం జరిపామని, ఇందుకు సహకరించిన వారితో పాటు దినపత్రికల వారికి ధన్యవాదాలు తెలిపారు

## 14న వీర జవాన్ల దినోత్సవంగా జరుపుకోవాలి

**సైఫాబాద్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** ఈ నెల 14న వాలైంటేన్స్ డే (ప్రేమికుల దినోత్సవాన్ని) బహిష్కరించి వీర జవాన్ల దినోత్సవంగా జరుపుకోవాలని, విహెచ్‌పి, బజరంగ్ దళ్ పిలుపునిచ్చాయి. ఈ మేరకు బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విహెచ్‌పి రాష్ట్ర అధ్యక్షుడు పండరీనాథ్, బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు వాలైంటేన్స్ డేను నిరసిస్తూ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. విదేశీ విష సంస్కృతిని విడనాడిభారతీయ సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకుందామని పిలుపునిచ్చారు. ప్రేమ పేరుతో అశ్లీలతను పెంపొందించే విష సంస్కృతిని యువతపై రుద్దుతున్న కార్పొరేట్ శక్తుల కుట్రలకు బలికావద్దని సూచించారు. 14 వ తేదీన పుల్వామాలో జరిగిన ఘటన ఆధారంగా ఆరోజు వీరమరణం పొందిన ఆత్మకు శాంతి చేకూరాలనే లక్ష్యంతో ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. ఆ రోజున పార్కుల్లో, హోటల్స్, పబ్‌లు, విహార స్థలాల్లో సంచరించవద్దని వారు కల్తి ప్రేమికులను కోరారు. సంచరిస్తే అడ్డుకుంటామని వారు హెచ్చరించారు.

## భారతీయసంస్కృతి, సంప్రదాయాలలో హరికథకు సముచిత స్థానం

**-ఎపి ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిసన్ పూర్వ సభ్యుడు, విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి డాక్టర్ పి.రఘు**

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**
భారతీయసంస్కృతి, సంప్రదాయాలలో హరికథకు సముచిత స్థానం ఉందని ఎపి ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిసన్ పూర్వ సభ్యుడు, విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి డాక్టర్ పి.రఘు అన్నారు. నల్లకుంటలోని శృంగేరి శంకర మఠంలో కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి, తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి 72వ జన్మదినోత్సవాలను పురస్కరించుకుని హరికథా మహోత్సవాల సందర్భంగా నల్లగొండకు చెందిన జల్దా విశ్వనాథ జయరాములు భాగవతార్‌చే 'శ్రీనివాస కళ్యాణం' హరికథాగాన కార్యక్రమం జరిగింది.ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ పి.రఘు మాట్లాడుతూ హరికథ పితామహుడు ఆధిభట్ల నారాయణదాసు వంటి మహనీయులు ఈ కళారూపానికి జీవం పోశారన్నారు. డాక్టర కె.వి.రమణాచారి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న హరికథ కళాకారులను ఆదుకుంటూ వారికి ఉపాదికి, ప్రదర్శనలు ఇప్పించడానికి ఎంతో కృషి చేశారన్నారు. భారతీయ సంస్కృతిని, భాషను పరిరక్షించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

### భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్

**మైలార్‌దేవ్‌పల్లి,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :**
కాటేదన్‌లో కొత్తగా ఏర్పాటు చేస్తున్న భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ అభివృద్ధి పనులను శు క్రవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జిహెచ్ఎంసి,వాటర్ వర్క్స్ సీవరేజ్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మర్రి మహేందర్ రెడ్డి,బుచ్చిరెడ్డి,రాము,జనార్దన్,ఓం సింగ్,గోవర్దన్ రెడ్డి,పాండు,కృష్ణ రెడ్డితో పాటు అధికారులు పాల్గొన్నారు.

### మెరుగైన సేవలను అందించడమే లక్ష్యం

శామిర్‌పేట ఫిబ్రవరి9,ప్రభాతవార్త : తమ కాంపాక్ట్ ఫార్మాట్ నెక్సా సర్వీస్ వర్క్ షాప్స్‌ను దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నట్లు మారుతి సుజుకి ప్రకటించింది.తమ వ్యూహాత్మకమైన చర్యతో కంపెనీ ప్రముఖ నెక్సా సర్వీస్ అనుభవాన్ని పట్టణేతర కేంద్రాల్లోని కస్టమర్స్‌కు కూడా అందించాలని లక్ష్యంగా తీసుకుంది.మొదటిగా ఆరంభించబ డిన ఆరు ప్రాంతాలలో కీలకంగా ఏర్పాటు చేయబడ్డాయని వెల్లడిచింది.

## టీవీన్యూస్ ప్రజెంటర్స్-2023 పురస్కారాల ప్రదానం

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** ఆరాధన కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ ప్రసార మాధ్యమాల్లో విధులు నిర్వహిస్తున్న టీవీన్యూస్ ప్రజెంటర్స్-2023కు గాను పురస్కారాలను ప్రదానం చేయబోతున్నట్లు నిర్వాహక సంస్థ అధినేత లోకం కృష్ణయ్య వివరించారు. 10న చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో జీవిత సాఫల్య పురస్కారాలను పిళ్ళా నిర్మల(ఫ్రీలాన్స్), జి.రమణ బాబు తదితరులు ముఖ్యఅతిథిగా హాజరయ్యే విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు చేతులమీదుగా అందుకుంటారని,గంగోత్రి గోసంరక్షణ సమితి చైర్మన్ జి.హనుమంతరావు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం, ఆర్య లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ చిల్లా రాజశేఖరరెడ్డి, సభను యువకళావాహిని సంస్థ అధినేత లంక లక్ష్మీనారాయణ, హెలెన్ కిల్లర్స్ ఇన్స్టిట్యూట్ రీసర్చ్ చైర్మన్ పి.ఉమర్ ఖాన్, ఇనుగాల యుగేందర్‌రెడ్డి, కళాభిమాని శైలజ, పారిశ్రామికవేత్త కె.విజయలక్ష్మి, కళాపోషకులు వీరభోగ వసంతరాయలు, బిజెపి నాయకులు బీరం ఇందిరారెడ్డి తదితరులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గాయనీ గాయకులు వినోద్‌బాబు, శ్రీ, లలితారావు, విజయలక్ష్మి శెట్టి, టివి.రావు, సంపత్‌కుమార్, డి.స్వర్ణలత తదితరులు గానం చేస్తారని, కరవొకే సహకారాన్ని సుదర్శన్ అందిస్తారు.

### కులగణనపై సుప్రీంకోర్టులో వాదనలు రెండు వారాల పాటు వాయిదా

**-జాతీయ ఓబీసీ హక్కుల పరిరక్షణ ఫోరం అధ్యక్షుడు ఆళ్ళ రామకృష్ణ**

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** కులగణనపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో వాదనలు జరిగాయని జాతీయ ఓబీసీ హక్కుల పరిరక్షణ ఫోరం అధ్యక్షుడు ఆళ్ళ రామకృష్ణ వివరించారు.ప్రఖ్యాత న్యాయకోవిదుతు కెఎస్.చౌహాన్, ఆర్.కృష్ణయ్య, కరుణానిధి తరఫున ప్రముఖ న్యాయవాదులు ఎంఎన్.రావు, ఎండిఎన్.రావు, మహేష్ చారలు హాజరయ్యారు. 2020 నుంచి న్యాయస్థానంలో వాదనలు జరుగుతున్నాయి. పిటీషనర్ల తరఫున న్యాయవాదుల తీర్పుకోసం ఒత్తిడి చేసిన సందర్భంలో కేంద్రం తరఫున ముగ్గురు అదనపు సొలిసిటర్ జనరల్, పలువురు న్యాయవాదులు వాదనలు వినిపించారు. కాగా మూడు సంవత్సరాల కింద ఆళ్ళ రామకృష్ణ వేసిన పిటిషన్‌పై కౌంటర్ వేయడానికి రెండు వారాల సమయం అడిగారని, దీనిపై తదుపరి వాయిదాలో పూర్తి సమాచారం ఇవ్వాలని, మరింత సమయం ఇక ఇవ్వడం కుదరని సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ న్యాయమూర్తులు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించడం జరిగిందని వివరించారు.

## పీవీ గారికి భారత రత్న ప్రకటించటం హర్షనీయం

**తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి**

**ముషీరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మాజీ ప్రధాని పీవీ నరసింహారావుగారికి భారతరత్న పురస్కారం ప్రకటించటం అభినందనీయమని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం అత్యున్నతమైన భారతరత్న అవార్డును ప్రకటించిన సందర్భంగా పీవీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ పతనావస్థలో ఉన్న మన ఆర్థిక వ్యవస్థను తన విప్లవాత్మక నిర్ణయాలతో పునరుద్ధరించిన అపరమేధావి పీవీ నరసింహారావు అని కొనియాడారు. మన తెలంగాణ మహనీయునికి భారత రత్న రావటం యావత్ తెలంగాణ సమాజానికి గర్వకారణమని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, మంత్రిగా, రాజ్యసభ సభ్యునిగా ప్రధాన మంత్రిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

### పి.వి.కి భారతరత్న ప్రకటించడం గర్వించదగ్గ విషయం

**సైఫాబాద్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** మాజీ ప్రధాని పి.వి.నరసిం హారావుకు కేంద్ర ప్రభుత్వం 'భారతరత్న' అవార్డు ప్రకటించడం పట్ల పి.వి.నరసింహారావు మెమోరియల్ ఫౌండేషన్ ప్రధాన కార్య దర్శి మాధంశెట్టి అనిల్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని నరే ంద్రమోదీకి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. తెలుగు రాష్ట్రాలలో తెలంగాణకు చెందిన పివి నరసింహారావుకు తొలిసారిగా భారతరత్న అవార్డు ప్రకటించడం తెలుగు ప్రజలకు గర్వకారణ మన్నారు. సర్పంచ్ స్థాయి నుంచి ప్రధాని మంత్రి స్థాయికి ఎదిగిన పివి గొప్ప రాజనీతజ్ఞుడని, బహుభాషాకోవిధుడని, నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేశారని, భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ దేశాలలో ఇనుమడింపజేశారని ఆయన గుర్తు చేశారు. పివి సేవలను గుర్తించి భారతరత్న ప్రకటించడం గర్వించదగ్గ విషయమన్నారు.

# కవితకు ఇందిరా పార్కు వద్ద ధర్నా చేసే నైతిక హక్కు లేదు

**సైఫాబాద్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**
ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే అసెంబ్లీలో మహాత్మాజ్యోతిరావ్ పూలేవి గ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఇందిరా పార్కు, ధర్నా చౌక్‌లో ధర్నా చేస్తామని ప్రకటించడం సిగ్గుచేటని పలు తెలంగాణ ఉద్యమ సంఘాలు నిశితంగా విమర్శించాయి. ధర్నా చౌక్‌లో ధర్నాలను నిషేదించిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి 12వ తేదీన ధర్నా చేస్తామని కవిత ప్రకటించడం అవకాశవాది రాజకీయాలకు పరాకాష్ట అని సంఘాల నాయకులు విమర్శించారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ సమాఖ్య కన్వీనర్ కరు ణాకర్ దేశాయి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమా శ్రీని వాస్, ఉద్యమ కారుల జాక్ కన్వీనర్ రామగిరి ప్రకాశ్ తదితరులు మాట్లాడుతూ కవిత ధర్నా చేయడానికి అనుమతి ఇవ్వరాదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. పోలీసులు అనుమతి ఇస్తే ఉద్యమకారులంతా ఐక్యంగా అడ్డుకుంటామని, ఆపైన జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుందని వారు హెచ్చరించారు. తొమ్మి దిన్నర సంవత్సరాలు రాష్ట్రాన్ని దోచుకున్న కల్వకుంట్ల కుటుంబానికి పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఎదుట పెట్టాలన్న ఆలోచన ఎందుకు గుర్తుకు రాలేదని వారు ప్రశ్నించారు. ప్రజాసమస్యలు పరిష్కారం కోసం టీ-జెఎసి చైర్మన్‌గా ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ ఇందిరాపార్కు వద్ద ధర్నా చేస్తామని ప్రకటిస్తే అర్ధరాత్రి ఆయన ఇంటిని ముట్టిడించి తలుపులు పగలగొట్టి అరెస్టు చేశారని ఆరోపించారు.కవిత ధర్నా చేయాలనుకుంటే ముం దుగా గన్‌పార్కులోని అమర వీరుల స్థూపం వద్ద తెలంగాణ ప్రజలకు క్షమా పణ చెప్పి ముక్కును నెలకు రాసి ధర్నా చేయాలని వారు హెచ్చరించారు. ఈధర్నాలో దోమ్మట వెంకటేష్, సుధాకర్, బండారి శ్రీనివాస్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కరుణాకర్ దేశాయి చిత్రంలో చీమా శ్రీనివాస్ తదితరులు

## అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పది : జంపన ప్రతాప్

**కంటోన్మెంట్,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**
అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పదని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపనప్రతాప్,జక్కుల మహేశ్వర్ రెడ్డిలు తెలిపారు. అమావాస్యను పురస్కరించుకొని శుక్రవారం ప్రముఖ వ్యాపార వేత్త ప్రకాశ్ భటియా సహకారంతో కంటోన్మెంట్ 1వ వార్డు బోయిన్‌పల్లి బాపూజీ నగర్‌లోని శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలన్నారు. బాపూజీ నగర్‌లో ప్రసిద్ధిగాంచిన నల్లపోచమ్మ అమ్మవారిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ ససంఘం ప్రతినిధులు అనీల్ గౌడ్, టింకూగౌడ్, శశి,రవి, అజిత్, దుర్గయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ఆస్థులు కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత శ్రీగణేష్



లాల్ బజార్ మహంకాళి అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తున్న బిజెపి నేత శ్రీగణేష్ తదితరులు

**కంటోన్మెంట్,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**
ఆలయ నూతన కమిటీ ప్రతినిధులు,ధర్మకర్తలు దేవాలయ అభివృద్ధికి పాటుపడాలని కంటోన్మెంట్ నియోజకవర్గం బిజెపి ఇన్‌ఛార్జి ఎన్.శ్రీగణేష్ తెలిపారు. శుక్రవారం 7వ వార్డు లాల్‌బజార్‌లోని మహంకాళి దేవాలయ నూతన కార్యవర్గ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆలయ స్థలం అక్రమణకు గురికాకుండా ప్రతే ్యక చర్యలు తీసుకోవాలన్నారు. అమ్మవారి ఆస్థులు కాపాడడం కమిటీ, భక్తుల కనీస ధర్మమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నాగినేని సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సీఆర్ మజ్దూర్ యూనియన్‌లో చేరిన సీసీ.ఎస్.డైరెక్టర్

**కంటోన్మెంట్,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**
దక్షిణ మధ్య రైల్వేలోని సీసీ.ఎస్.ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా నిలబడి డైరెక్టర్‌గా విజయం సాధించిన మహేశ్ శుక్రవారం మజ్దూర్ యూనియన్ జోనల్ ప్రధాన కార్యదర్శి సి.హెచ్.శంకర్ రావ్,అధ్యక్షులు కె.శ్రీనివాస్‌ల సమక్షంలో మజ్దూర్ యూనియన్‌లో చేరారు. మహేశ్‌కు శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించి మజ్దూర్ యూనియన్‌లో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ నేతలు మురళీధర్, ఉదయ భాస్కర్, వరప్రసాద్, కృష్ణ,ఖాజా బాబు, స్వామి, నరి ్సంహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ మందిరాన్ని ప్రతి ఒక్కరూ దర్శించి తరించాలి



అయోధ్యకు వెళ్ళే భక్తులతో రాజేశ్వరారావు

**కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త**
అదిపురుషుడైన శ్రీరాముడు కొలువు తీరి ఉన్న అయోధ్య భవ్య శ్రీరామ మందిరాన్ని ప్రతి ఒక్కరూ దర్శించి తరించాలని బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు సూచించారు. కూకట్‌పల్లి నియోజకవర్గం నుండి అయోధ్యకు వెళ్ళే భక్తులను శుక్రవారం వద్దేపల్లి రాజేశ్వరారవు కలిశారు. నియోజకవర్గంలోని మూసాపేట్ డివిజన్ బిజెపి నాయకులు, రామ భక్తులు ఉప్పల చంద్రశేఖర్ గుప్తా ఆధ్వర్యంలో అయోధ్యరామ్‌లల్లా దర్శనం కొరకు బయలుదేరుతున్న సందర్భంగా వద్దేపల్లి రాజేశ్వరారవు ఘన స్వాగతంతో సాగనంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న అయోధ్యలోని భవ్య శ్రీరామ మందిర నిర్మాణం కల జనవరి 22న నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అయోధ్యలోని రామ్‌లల్లా దర్శనానికి ప్రత్యేక రైళ్ళను ఏర్పాటు చేశారని అన్నారు.కార్యక్రమంలో డివి జన్ అధ్యక్షులు పిట్ల మనోహర్, సీనియర్ నాయకుల డాకయ్య, బీజేవై ఎం అసెంబ్లీ కన్వీనర్ ఇ.సాయి, బిజెపి నాయకులు, రామ భక్తులు పాల్గొన్నారు.

## మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి

**-మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు**



ఓపెన్ జిమ్‌ను పరిశీలిస్తున్న రంగారావు

**కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త**
పటేల్ కుంట పార్కులో మరిన్ని సౌకర్యాలు కల్పించి మరింత అభివృద్ధి చేసేందుకు సాయశక్తుల కృషి చేస్తామని వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పేర్కొన్నారు. ఈనాడు కాలనీలో గల పటేల్ కుంట పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను శుక్రవారం మాధవరం రంగారావు సందర్శించి పార్కు కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ప్రస్తుతం ఉన్న ఓపెన్ జిమ్‌లో ఉన్నటువంటి పరికరాలు సరిపోవడం లేదని మరింత విస్తరించి అందరికీ ఉపయోగపడే విధంగా పార్కును అభివృద్ధి పరచాలని కోరారు. పార్కు పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని రంగారావు దృష్టికి తీసుకువచ్చారు. స్థానిక శాసనసభ్యులు అరికెపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్ళి పటేల్ కుంట పార్కులో మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు భీమయ్య, వెంకటరెడ్డి, రాములు, కృష్ణ, శేఖర్‌యాదవ్, గిరిబాబు, సురేష్‌ముదిరాజ్, కృష్ణమూర్తి, చందు, ప్రకాష్, దుర్గా పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించేందుకు కృషి

**కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త**
భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. అస్‌బెస్టాస్ కాలనీలోని శ్రీ భవాని శ్రమశక్తి భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికులకు శుక్రవారం గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ఐడెంటిటీ కార్డుల పంపిణీ చేశారు. ప్రగతినగర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవస్థాప అధ్యక్షులు వీరన్నగప్ప, అధ్యక్షులు బాలాజీ, ఉపాధ్యక్షులు మోహనరావు, నర్సింహా, ప్రధాన కార్యదర్శి కాశిం, శ్రీను, ఆగంరెడ్డి, ఆరోగ్యం, కమిటీ సభ్యులు శ్రీను, రవి, చంద్రయ్య, తిరుపతిరావు, హరిబాబు, కృష్ణారావు, ఆంజనేయులు, రాంబాబు, శివకుమార్, నర్సింహా, గణేష్, దుర్యోధన, సంజీవరావు, కాంగ్రెస్ నాయకులు శివ,కన్నారావు, శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులకు వీడ్కోలు పలికిన మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు



సికింద్రాబాద్ స్టేషన్ వద్ద అయోధ్యకు వెళ్లుతున్న మల్కాజిగిరి బిజేపీ నాయకులకు వీడ్కోలు పలుకుతున్న రాంచందర్‌రావు తధితరులు

**మెట్టుగూడ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**
అయోధ్య రామందిరానికి వెళ్లుతున్న మల్కాజిగిరి బిజేపీ నాయకులకు మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో బిజేపీ శ్రేణులతో కలిసి వీడ్కోలు పలికి వారిని అభినందించారు.అయోధ్యకు వెళ్లుతున్న వారితో ఆయన మాట్లాడి రైలును జెండా ఊపి వీడ్కోలు పలికారు. ప్రతి ఒక్కరు బాలరాముడిని దర్శించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మల్లాపూర్‌లో బాటసారులకు అన్నదాన కార్యక్రమం

**నాచారం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** నాచారం, మల్లాపూర్ అగర్వాల్ సమాజ్ శాఖ ఆద్వర్యంలో శుక్రవారం మల్లాపూర్ ప్రధాన రోడ్డులో బాటసారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వందలాది మందికి ప్రతి నెల మాదిరిగానే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని నాచారం, మల్లాపూర్ అగర్వాల్ సమాజ్ అధ్యక్షులు ప్రదీప్ అగర్వాల్, ప్రధాన కార్యదర్శి ప్రతిక్‌నాసరియా, ఉపాధ్యక్షులు సునిల్ అగర్వాల్ పేర్కొన్నారు. అన్నిదానాల్లో కెల్ల అన్నదానం మిన్న అనే నినాదంతో తాము ప్రతి నెల తమ అగర్వాల్ సమాజ్ శాఖ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఎంతో సంతోషంగా నిర్వహిస్తామని చెప్పారు. ఇందులో ఎంతో సంతోషం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ కొవిందరామ్ అగర్వాల్, కోషాదికారి సత్యనారాయణ, కన్వీనర్లు సురేష్ జిత్‌పురియా,ప్రవీన్ జాగ్నెవాల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

### మాజీ ప్రధాని పీవీకి భారతరత్నతో గౌరవించడం సంతోషంగా ఉంది

**- మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు**

**తార్నాక, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** మాజీ ప్రధాని పీవీ నర్సింహ్మారావుకు దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన తార్నాకలోని ఆయన నివసంలో మాట్లాడుతూ పీవీకి భారతరత్న ఇచ్చిన సందర్భంగా ప్రధాని నరేంద్రమోది, రాష్ట్ర బిజేపీ అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కృతజ్ఞతలన్నారు. ఈ పురస్కారంతో పీవీకి సరైన గౌరవం దక్కిందన్నారు. విశిష్ఠ పండితుడు, రాజనీతజ్ఞుడిగా పీవీ దేశానికి వివిధ హోదాల్లో విస్తృతంగా సేవందించారని గుర్తు చేశారు. అప్పుల భారతాన్ని అభివృద్ధి వైపు నడిపిన పీవీ గొప్పనాయకుడన్నారు. బీజేపీ పీవీకి తగిన గుర్తింపు నివ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సేవా దళ్ రాష్ట్ర కార్యదర్శిగా వరుణ్ రాహుల్



వరుణ్‌రాహుల్‌కునియామకపత్రాన్ని అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ తెలంగాణ రాష్ట్ర యాక్టింగ్ ఆర్గనైజర్ ఎం.జితేందర్

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** ఆలిండియా కాంగ్రెస్ పార్టీ సేవా దళ్ రాష్ట్ర కార్యదర్శిగా చిక్కడపల్లికి చెందిదిన కెప్టెన్ ఆకెళ్ళ వరుణ్‌రాహుల్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆలిండియా కాంగ్రెస్ సేవాదళ్ జాతీయచీఫ్ ఆర్గనైజర్ లాల్ జి దేశాయ్ పేరుతో జారీ చేసిన నియామకపత్రాన్ని తెలంగాణ రాష్ట్ర యాక్టింగ్ ఆర్గనైజర్ ఎం.జితేందర్ చేతులమీదుగా శుక్రవారం వరుణ్‌రాహుల్ అందుకున్నారు. ఈ సందర్భంగా వరుణ్‌రాహుల్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్ స్థానాలలో పార్టీవిజయానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రవేశపెటిన్టన 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసకెళ్లి విస్తృతంగా ప్రచారం కావడానికి తనవంతు కృషిచేస్తానని అన్నారు. తన నియామకానికి కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు వరుణ్‌రాహుల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రనాయకులు రత్నం లింగాల,షేక్ నాగుల్, నరేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 16న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

**సైఫాబాద్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వ వినాశకరమైన కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజా ఆగ్రహాన్ని ప్రతిబింబిస్తూ ఈ నెల 16న దేశ వ్యాప్త భారీ సమ్మె నిర్వహిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్ పోర్ట్ జెఎసి కన్వీనర్ బి.వెంకటేశం తెలిపారు. 16న జరిగే భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని రాష్ట్రంలోని అని ్న జిల్లాల రవాణా రంగ కార్మికులను ఆయన కోరారు. శుక్రవారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో బంద్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ మేరకు అసోసియేషన్ ప్రతినిధులు సమావేశమై 16న అంగన్‌వాడీ సెంటర్ల ను మూసివేసి సమ్మెలో పాల్గొనాలని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సాయీశ్వరీ, నందూరి కరుణకుమారి, ఎఐటియుసి జాతీయ కార్యదర్శి డా.బి.వి.విజయలక్ష్మి పిలుపునిచ్చారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బి.వెంకటేశం



జలమండలి మేనేజింగ్ డైరెక్టర్‌కు వినతిపత్రం అందచేస్తున్న పుష్పనగేష్

## అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

**సంగారెడ్డి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని ఖైరతాబాద్‌లోని జలమండలి ముఖ్య కార్యాలయంలో మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్‌రెడ్డికి శుక్రవారం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ వినతిపత్రం అందచేశారు. రామచంద్రాపురం గ్రామంతోపాటు అయా కాలనీల్లోని డ్రైనేజీ సమస్యలను సుదర్శన్‌రెడ్డికి వివరించినట్లు కార్పొరేటర్ పేర్కొన్నారు. రూ. 4.5 కోట్ల డ్రైనేజీ పైప్‌లైన్‌కు మంజూరు చేయాలని వినతిపత్రం అందించినట్లు పేర్కొన్నారు. త్వరలో నిధులు మంజూరు చేసేందుకు మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు, డివిజన్‌కు పరిశీలించి నిధులు మంజూరు చేసేందుకు హామీ చేసినట్లు ఆమె వివరించారు.

## ఖలీల్‌పూర్ గ్రామ పంచాయతి సర్పంచ్ ఎస్సీలకు రిజర్వ్ చేయాలి



ఆర్‌డిఓ వెంకారెడ్డికి వినతిపత్రం అందచేస్తున్న ఖలీల్‌పూర్ దళితులు

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** గ్రామంలో దళితులం ఉన్నా ఒకసారి కూడా ఎస్సిలకు గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి రిజర్వు చేయలేదని మండలంలోని ఖలీల్‌పూర్ గ్రామ దళితులు శుక్రవారం ఆర్‌డిఓ వెంకారెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా దళితులు శివ, ఆనంద్, బి.శ్రీనివాస్, బి.ధన్‌రాజ్ మాట్లాడుతూ ఖలీల్‌పూర్‌ను 1995లో ప్రత్యేక పంచాయతీగా ప్రభుత్వం ప్రకటించిందని, తొలిసారి సర్పంచ్ పదవి బిసి జనరల్‌కు, 2, 3వ జనరల్‌కు, 4వసారి బిసి మహిళకు సర్పంచ్ పదవికి రిజర్లు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తు చేశారు. 2011 సంవత్సరంలో జరిగిన కుల గణనలో గ్రామంలో దళితులు (ఎస్సిలు) ఒక్కరే ఉన్నట్లు తప్పుడు రికార్డులు వెలువరించారని విచారం వ్యక్తం చేశారు. ప్రస్తుతం తమ గ్రామంలో 891 మంది ఓటర్లు ఉండగా 205 మంది ఎస్సిలు ఉన్నారని పేర్కొన్నారు. గ్రామ ఓటర్ల వివరాలను ఆర్‌డిఓకు అందచేసినట్లు వారు పేర్కొన్నారు. గ్రామంలో ఎస్సిలు పెద్ద సంఖ్యలో ఉన్నందున గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవిని ఎస్సిలకు రిజర్వు చేసి గ్రామ ఎస్సిలకు న్యాయం చేయాలని వారు వినతి చేశారు.

## పివికి భారతరత్న ఇవ్వడంతో బిజెపి నేతల హర్షం



న్యాల్‌కల్‌లో స్వీట్లు తినిపించుకుంటున్న బిజేపి నేతలు

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మాజీ ప్రధాన మంత్రి, తెలంగాణ వాసి స్వర్గీయ పీవి నర్సింహారావుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన భారతరత్న ప్రకటించడాన్ని భారతీయ జనతా పార్టీ స్వాగతించింది. పీవి నర్సింహారావుకు భారత రత్న ప్రకటించడంతో మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో టపాసులు కాలుస్తూ మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఏక్‌నాథ్‌రావు పాటిల్, ప్రధాన కార్యదర్శి మల్లేష్, నాయకులు జనార్ధన్‌రెడ్డి, ఓనరెడ్డి, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేటలో బిజెపి గావ్ చలో అభియాన్



బిజెపి గావ్ చలే అభియాన్‌లో పాల్గొన్న పులిమామిడి రాజు

**సంగారెడ్డి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ తలపెట్టిన గావ్‌చలే అభియాన్ కార్యక్రమాన్ని శుక్రవారం సదాశివపేట పట్టణంలో నిర్వహించారు. కార్యక్రమానికి పార్టీ అసెంబ్లీ ఇంచార్జి పులిమామిడి రాజు ముఖ్యఅతిథిగా హాజరై పట్టణంలోని పాతకేరిలోగల శ్రీఈశ్వర మార్కండేయ దేవస్థానం ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోది రాష్ట్రానికి అందచేస్తున్న పథకాలను వివరించారు. కరోనా కాలం నుంచి నేటి వరకు కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా బియ్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉజ్వల పథకం ద్వార గ్యాస్ కనెక్షన్, పేదలకు మరుగుదొడ్లు, రైతులకు పంట సాయం, హిందువల కలలు గన్న అయోధ్యలో శ్రీరామ ఆలయం నిర్మించి విగ్రహానికి ప్రాణప్రతిష్ట చేయించార న్నారు. కార్యక్రమంలో బిజెపి సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మణిక్‌రావు, పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, నర్సింహాగౌడ్, నాయకులు ఇటిక్యాల రాజు, మాన్న, సాయి కిరణ్, పరశురాం, అంజన్న, నల్ల మనోహర్, చాపల మహేష్, విఠల్, శేఖర్, పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## వరి పంటకు కాండం తొలుచు పురుగు ఉధృతి : ఎడిఎ

**జోగిపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**
ప్రస్తుతం వరిపంటకు కాండం తొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నదని అందోలు వ్యవసాయశాఖ ఏడిఏ అరుణ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మన్‌సాన్‌పల్లిలో పంట పొలాలను ఆమె పరిశీలించారు. ముఖ్యంగా 15 నుంచి 20రోజుల వరి పంటలో కాండం తొలుచు పురుగు ఉధృతి ఉందని, దీని నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు ఎకరాకు 8 కిలోలు వేసుకోవాలని, లేదా క్లోరంట్రా నీలిప్రోల్ 18.5ఎస్సీ 60ఎంఎల్ ఎకరాకు పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి అనిత రైతులు దశరథ్, సాంబయ్య, మాణయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



మన్‌సాన్‌పల్లిలో వరిపంటను పరిశీలిస్తున్న ఏడిఏ అరుణ

# యాదాద్రి తరహాలో ఏడుపాయలను అభివృద్ధి చేస్తాం

### మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు

**పాపన్నపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**
తెలంగాణ కలియుగ దైవం యాదాద్రి లక్ష్మీనరసింహ ఆలయం తరహాలో ఏడుపాలయ వనదుర్గ భవాని మాత ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు అన్నారు. శుక్రవారం హన్మంత్‌రావు మాఘ అమావాస్యను పురస్కరించుకుని దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యేను ఆలయ కమిటి చైర్మన్ సాతెల్లి బాలగౌడ్, ఓ మోహన్‌రెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలకగా హన్మంత్‌రావు అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హన్మంత్‌రావు మాట్లాడుతూ మహాశిరాత్రి ఉత్సవాలకు ఆలయానికి 2 కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరినట్లు పేర్కొన్నారు. త్వరలో ముఖ్యమంత్రి ఆలయాన్ని దర్శించుకోనున్నట్లు పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆలయానికి 100 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారే తప్ప మంజూరు చేసింది లేదని విచారం వ్యక్తం చేశారు. ఆలయ పరిసరాల్లో శాశ్వత అభివృద్ధి పనులు (నిర్మాణాలు) లేవని విస్మయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయక్, జిల్లా నాయకులు ప్రశాంత్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యులు గౌస్, శ్రీకాంత్‌రెడ్డి, ఎంపిటిసి శ్రీనివాస్, నరేందర్ గౌడ్, కిష్టయ్య, జనార్ధన్‌రెడ్డి, సత్యనారాయణ, భరత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌రావు



రాజంపేటలో బిజెపి గావ్ చలో ఘర్ చలోలో పాల్గొన్న బిజెపి నేత జగన్

## రాజంపేటలో బిజెపి గావ్ చలో ఘర్ చలో

**సంగారెడ్డి మున్సిపాలిటి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** పట్టణంలోని రాజంపేటలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ నాయకులో చలో గావ్ చలో ఘర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కొండాపూర్ జగన్ పాల్గొని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు వివరించారు. మోడి గ్యారెంటీస్ పేరుతో గ్రామానికి పోదాం, ఇంటికి పోదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జగన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు రవి శంకర్, ఉపాధ్యక్షులు నాగారం సంతోష్, బూత్ అధ్యక్షులు సుజాత, శరత్‌బాబు, నాయకుల సాయి, వీరేష్, అభి, రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 11న ఉచిత కంటి వైద్య శిబిరం

**నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లోని మెడ్ విజన్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ నెల 11న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నారాయణఖేడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 11న ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పెన్షనర్స్ భవనం, జర్నలిస్టు కాలనీ, వాటర్ ట్యాంక్ పక్కలో మంగల్‌పేటలో వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పరీక్షలు పొందిన వారికి అవసరమైన వారికి శస్త్రచికిత్సలు నిర్వహించనున్నామన్నారు. విశ్రాంత ఉద్యోగులకు, జర్నలిస్టులకు ఉచితంగా పరీక్షలు, శస్త్ర చికిత్సలు నిర్వహిస్తారని, అందుకు అవకాశాన్ని రిటైర్డ్ ఉద్యోగులు, జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఘనంగా పిఆర్‌టియు టిఎస్ 53వ ఆవిర్భావ దినోత్సవం

**నర్సాపూర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** పట్టణంలోని చిల్డ్రన్ పార్కులో నర్సాపూర్ పిఆర్‌టియు టిఎస్ సంఘం అధ్వర్యంలో పిఆర్‌టియు టిఎస్ 53వ ఆవిర్భావ దినోత్సవాన్ని పిఆర్‌టియు టిఎస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు పిఆర్‌టియు టిఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ మండల పిఆర్‌టియు టిఎస్ అధ్యక్షులు లక్ష్మినారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమానికి పిఆర్‌టియు టిఎస్ సంఘం విశేష కృషి చేస్తుందన్నారు. ఈ మేరకు పిఆర్‌సి సిపిఎస్ ఉద్యోగుల ఫ్యామిలీ పెన్షన్ ఇప్పించిన ఘనత పిఆర్‌టియు టిఎస్ సంఘానిదేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పై సమీక్షించి బదిలీలు, పదోన్నతులు షెడ్యూల్ ను ప్రకటించాన్నారు. పెండింగ్ లో ఉన్న మూడు డిఏలను వెంటనే ప్రకటించాలని, పెండింగ్ బిల్స్ క్లియర్ చేయాలని వారు ప్రభుత్వాన్నికోరారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.లక్ష్మినారాయణ, సామ్యానాయక్, ఎల్‌కే చందర్, కెజిబివి రాష్ట్ర నాయకురాలు స్వరూపరాణి, రాష్ట్ర కార్యదర్శులు వీరేశం, లాలూ, ధన్‌సింగ్, చెన్నా, జిల్లా కార్యదర్శి ప్రసన్నకుమార్, వెంకటస్వామి, బ్రహ్మాచారి, రవీందర్, రామన్న, మండల బాధ్యులు రాజు, భీమ్లా, పంతులు, ఇంతియాజ్, జహంగీర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్న నాయకులు



మాట్లాడుతున్న సంగయ్య, వెంకట్రామిరెడ్డి

## విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయండి

### -టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంగయ్య, ప్రధాన కార్యదర్శి వెంకట్రామిరెడ్డి

**కొల్చారం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** అంతరాలు లేని విద్య- ప్రజల హక్కు-ప్రభుత్వ బాధ్యత అనే నినాదంతో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఈ నెల 11, 12వ తేదీలలో ఖమ్మంలో రెండవ విద్యా వైజ్ఞానిక మహాసభలు నిర్వహిస్తుంది, ఈ సభలను జిల్లా లోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని టీపీటీఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు సంగయ్య, ప్రధానకార్యదర్శి వెంకట్రామిరెడ్డిలు శుక్రవా రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కామన్ స్కూల్ విద్యా విధానం కోసం టీపీటీఎఫన నిరంతరం ఉద్యమిస్తుందని, ఉన్నోళ్లకైనా, లేనోళ్లకైనా ఒకే రకమైన విద్య అందించా లన్నారు. ఆ దిశగా కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధంగా అంతరాలను మరింత పెంచేదిగా ఉందని, శాస్త్రీయ దృక్పథంతో లేదని అన్నారు. ఈ మహా సభల్లో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు నాగేశ్వరరావు, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, విద్యాశాఖ కమిషనర్ దేవసేనలు పాల్గొంటారని తెలిపారు. పది సంవత్సరాలుగా విద్యా రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, కొత్తగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరికీ నాణ్యమైన విద్య అందాలని, ఆ దిశగా ప్రభుత్వం విద్యాశాఖలో ఖాళీలు అన్నింటినీ భర్తీ చేయాలన్నారు.

## మహిళ మెడలో నుంచి గొలుసు లాక్కెళ్లిన దుండగులు



మహిళ మెడలో నుంచి గొలుసు లాక్కెలుతున్నట్లు సీసీ కెమెరాలో నిక్షిప్తమైన దృశ్యం

**అమీన్‌పూర్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**
మహిళ మెడలో నుంచి గొలుసును ఇద్దరు గుర్తు తెలియని దుండగులు లాకెళ్లి పరారైన ఘటన సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న మహిళ మెడలో నుంచి బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు గొలుసు లాకెళ్లారు. గొలుసు లాగే క్రమంలో మహిళ కింద పడటంతో ఆ మహిళకు గాయాలయ్యాయి. చైన్ స్నాచింగ్‌కు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ ఫుటేజ్ రికార్డు కావడంతో ఫుటేజ్ ఆధారంగా పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జోగిపేట అంగన్‌వాడీ కేంద్రంలో చోరీ

**జోగిపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**
అంగన్‌వాడీ కేంద్రంలో చోరీ జరిగింది. జోగిపేటలోని పదహారో నెంబరు అంగన్‌వాడీ కేంద్రంలో గురువారంనాడు రాత్రి ఈ చోరీ జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రాత్రి సమయంలో అంగన్‌వాడీ కేంద్రం తాళాలు పగులగొట్టి అందులోనుంచి బియ్యం, పప్పు, వంట నూనె, బాలామృతం తదితర వస్తువులను ఎత్తుకెళ్లారు. ఈ మేరకు అంగన్‌వాడీ కేంద్రం టీచర్ సావిత్రి ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు జోగిపేట పోలీసులు తెలిపారు.

## బోరంచ సంగమేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

**మనూర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మాఘ అమావాస్యను పురస్కరించుకుని మండలంలోని బోరంచ గ్రామంలోని సంగమేశ్వర దేవాలయంలో (ఎమ్మెల్యేస్వగ్రామం) ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేను ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేద మంత్రాలు వల్లిస్తూ ఎమ్మెల్యేచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు చేసి తీర్ధ ప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి, సొసైటీ చైర్మన్ అశోక్‌రెడ్డి, నాయకులు మల్లయ్య, నర్సిములు, వెంకట్, నర్సింహాగౌడ్, రాజు సేట్ పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

**మనూర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మండలంలోని తోర్నాల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం నోటు పుస్తకాలను పంపిణి చేశారు. గ్రామానికి చెందిన కోటారి మారుతి 2వ వర్ధంతిని పురస్కరించుకుని మారుతి కుమారులు కోటారి నర్సింలు, కోటారి రాజు, కోటారి రమేష్, కోటారి విజయ్‌లు తమ తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణి చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మారుతి, ఉపాధ్యాయులు ఒంబస్వా, మాజీ ఉప సర్పంచన మసిన్, మాజీ వార్డు సభ్యులు అంబోజి, గ్రామస్థులు రామేష్, దళిత నాయకులు నర్సింలు, లాలప్ప, ఆర్ఎంపి నగేష్, హాఫీజ్, సంగయ్య, స్వామి, రాజ్, ఎన్‌సి హుక్రానా సచిన్, విజయ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి కోసం వివరాలు అందించాలి : డీఈఈ

**సంగారెడ్డి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** జహీరాబాద్ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు గృహజ్యోతి పథకంలో 2వందల యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం కొరకు వివరాలను అందచేయాలని విద్యుత్ డీఈఈ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఈ నెల 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జహీరాబాద్ విద్యుత్ శాఖ సిబ్బంది కాలనీలకు వచ్చినప్పుడు వినియోగదారులు సర్వీస్ నెంబరు, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, ప్రజా పాలన ధరఖాస్తు నెంబరు వివరాలను అందచేయాలన్నారు. అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మీనారాయణ సూచించారు.

## మదనానంద స్వామి ఆశ్రమంలో అనుగ్రహ భాషణం

**కొల్చారం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** మాఘ అమావాస్య పర్వదినం పురస్కరించుకొని కొల్చారం మండల పరిధిలోని రంగంపేట గ్రామ శివారులోని మదనానంద స్వామి ఆశ్రమంలో శుక్రవారం అనుగ్రహ భాషణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. మాఘ అమావాస్య పురస్కరించుకొని స్వామి వారి అనుగ్రహ భాషణాన్ని భక్తులు తిలకించారు. స్వామి వారి ఆలయంలో శ్రీశ్రీశ్రీ మాధవానంద స్వామి లింగానికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మాధవానంద శిష్య బృందం తదితరులు ఉన్నారు.

## మండలంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు



పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న దృశ్యం

**కొల్చారం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** మండలంలో మహాలక్ష్మి పథకం ఇంటింటి సర్వేతో పాటు పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయని ఎంపీడీవో గణేష్‌రెడ్డి, ఎంపీవో లక్ష్మీనర్సింలు, ఏపీవో మహిపాల్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం కొల్చారంతోపాటు చిన్నఘనపూర్, వరిగుంతం తదితర గ్రామాల్లో నిర్వహిస్తున్న మహాలక్ష్మి పథకం ఇంటింటి సర్వేను, అలాగే పారిశుధ్య పనులను గణేష్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, లక్ష్మీనర్సింలులు పరిశీలించారు. మహాలక్ష్మి పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరూ సహకరించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో గణేష్‌రెడ్డి, ఎంపీవో లక్ష్మీనర్సింలు, ఏపీవో మహిపాల్‌రెడ్డి, కొల్చారం పంచాయితీ కార్యదర్శి రాజయ్యలు అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్ల ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## ముక్తాపూర్‌లో కొనసాగుతున్న ఉపాధి పనులు

**నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మండలంలోని ముక్తాపూర్ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామి పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. గ్రామంలో కొనసాగుతున్న పనులను ఉపాధి ఏపిఓ మురళికృష్ణ, టెక్నికల్ అసిస్టెంట్ సోనేస్‌లు పరిశీలించారు. ఉపాధి కూలీలకు ఏపిలో, టిఏలు పలు సూచనలు, సలహాలు అందచేశారు.



ముక్తాపూర్‌లో ఉపాధి హామి పనులు చేపడుతున్న కూలీలు

# ఘనంగా పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సం వేడుకలు

**మునిపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**
శుక్రవారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సి భవనంవద్ద ఉపాధ్యాయులు పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పిఆర్‌టియు వ్యవస్థాపకులు సామల యాదగిరి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి పిఆర్‌టియు పతాకావిష్కరణ చేశారు. పిఆర్‌టియు సంఘానికి సేవలందిస్తున్న ఉపా ధ్యాయులు సంగమేశ్వర్, సుజావోద్దిన్‌లను మండల శాఖ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో ప్రకటించిన సిపిఎస్ రద్దుతో పాటు ఇతర హామీలను అమలు చేయాలని వినతి చేశారు. కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చంద్రయ్య, జిల్లా నాయకులు రమేష్, సుజావుద్దన్, రాజేశ్వర్, మండల నాయకులు సిద్దేశ్వర్, కిష్టయ్య, కుమార్, శ్రీనివాస్‌రావు, హేమసుందర్, ఉపాధ్యాయులు సతీశ్వర్‌రావు పద్మ, శరణమ్మ, పూర్ణిమ, కవిత, స్వప్న పాల్గొన్నారు.

**అల్లాదుర్గంలో...**

**అల్లాదుర్గం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో శుక్రవారం పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉపాధ్యాయులు పిఆర్‌టియు కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. పిఆర్‌టియు వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ సామల యాదగిరి జయంతిని పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటూ వస్తున్నారు. స్వర్గీయ యాదగిరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి డి.రంజానాయక్, పి.కిష్టయ్య, నాగరాజు, నాగభూషణం, హరీష్, ఆంజనేయులు, రాజు, రాజారత్నం, పరిపూర్ణయ్య, విఠల్, నామ్య, దుర్గా ప్రసాద్, నరేందర్, శంషు, ఈశ్వర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**జహీరాబాద్‌లో...**

**సంగారెడ్డి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**
జహీరాబాద్ పట్టణంలోని ఎంఆర్‌సి ఆవరణలో శుక్రవారం పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. జహీరాబాద్ డివిజన్ పరిధిలోని జమీరాబాద్, మొగుడంపల్లి, కోహీర్, ఝరాసంగం, రాయికోడ్, న్యాల్‌కల్ మండలాల పిఆర్‌టియు బాధ్యుల ఆధ్వర్యంలో వేడుకలను ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు పతాకావిష్కరణ నిర్వహించారు. పిఆర్‌టియు టిఎస్ జహీరాబాద్ అధ్యక్షులు తులసీరామ్ రాథోడ్, రిటైర్డ్ ఉద్యోగులు యం మోజెస్, ఎన్ మోజెస్, చంద్రశేఖర్‌లను సన్మానించారు. కార్యక్రమంలో పిఆర్‌టియు బాధ్యులు శ్రీశైలం, ఎన్ వరాలు, బాలయ్య, ప్రదీప్ కుమార్, శివకుమార్, అర్జున్‌చవాన్, నాగయ్య స్వామి, ప్రసాద్, అమర్‌నాథ్‌రెడ్డి, చంద్రు రాథోడ్, చిట్టిబాబు, రత్నయ్య, డి విఠల్, యం శంకర్, స్వామి దాస్, మురళీధర్, ఆనంద్, గోవర్ధన్, శాంతయ్య, జైపాల్, అశోక్, మోహన్, సత్యనారాయణ, శివనారాయణ, శంకర్, రాచన్న, పాల్గొన్నారు.

**జోగిపేటలో...**

**జోగిపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**
పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం జోగిపేటలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మండల పిఆర్‌టియు ఆధ్వర్యంలో అధ్యక్షులు నరోత్తంకుమార్ సంఘం పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులగా విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు ప్రేమ్‌కుమార్, విశ్వనాథం, టి.మధుసూదన్, ఆశయ్యలకు సన్మానించారు. కార్యక్రమంలో పిఆర్‌టియు మండల ప్రధాన కార్య దర్శి రాజమల్లు, అసోసియేట్ అధ్యక్షులు విశ్వనాథం, మధుసూధన్, మంజ్యానాయక్, పిఆర్‌టియు నాయకులు అల్లె మహెందర్, జంగిలి అనిల్‌కుమార్ పాల్గొన్నారు.



పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్న ఉపాధ్యాయులు



అల్లాదుర్గంలో పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు



జహీరాబాద్‌లో పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవంలో ఉపాధ్యాయులు



జోగిపేటలో ఉపాధ్యాయులకు సన్మానం చేస్తున్న దృశ్యం